[illegible] పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి


విద్యుత్తు విభాగం : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా కళాశాలలో మాట్లాడారు. ఇష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి కెవి భద్రి ఆధ్వర్యంలో ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ రవీంద్రరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు రంజిత్, నాగేంద్ర గౌడ్, కళ్యాణ్, చందన, వైష్ణవి, మాధురి విద్యార్థులు పాల్గొన్నారు.

# Everyone should plant plants

Electricity Department: Raghavendra Pharmacy College correspondent Ravindra Reddy said that everyone should protect the environment. He spoke at the college on the occasion of NSS Day on Saturday, He suggested students to bring a good name to the college and parents. Later, plants were planted in the yard under the supervision of the NSS officer KV Bhadrappa. Correspondent Ravindra Reddy, NSS unit members, Ranjit, Nagendra Gowd Kalyan, Chandana, Vaishnavi, Madhuri & students participated

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner



# వైద్య శిబిరానికి స్పందన

ఎస్కేయూ, న్యూస్‌లైన్:ఆర్డీటీ సహకారంతో స్థానిక రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కాలేజీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కందుకూరు, చియ్యేడు, ఆకుతోటపల్లి తదితర గ్రామాల నుంచి 460మంది హాజరైన రోగులకు డాక్టర్ కన్నన్ బృందం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ కళాశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బద్రప్ప కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# Response to Medical Camp

SKU, News Line: RDT Kandukuru, Chiyyedu, Akuthotapalli, Sunday A medical camp conducted by the team of RIPER has got a big response. 460 people from local, Raghavendra Institute and other villages PARTICIPATED actively and RIPER students has conducted medical examinations and distributed medicines to the patients. College Chairmen Dr.Y Padmanabha Reddy spoke during this event and said that everyone should take care of their health and make use of the medical camps that are being conducted every year by RIPER.

RIPER Principal ANANTAPUR

# రైపర్‌లో ప్రపంచ ఆహార దినోత్సవం

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ జె.రవీంద్రా రెడ్డి, ప్రిన్సిపాల్ వై.పద్మనాభరెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఆహార భద్రత విషయంలో మన దేశం చాలా వెనుకబడిందని, అమెరికా, చైనా దేశాల్లో వ్యవసాయానికి ఇస్తున్న సబ్సిడీలను గుర్తు చేశారు. మనదేశం కూడా ఆహార భద్రతలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే ఆహార భద్రత ఉంటుందన్నారు.



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న వీసీ లాల్‌కిషోర్

# World Food Day in Riper

Anantha Grameenam News day: Raghavendra College of pharmacy celebrated Food Day was grand success. VC Lal Kishore has been examined the lab. Correspondent J. Ravindra Reddy said that our country is far behind in terms of food security and has done different subsidies are given to the agriculture in America and China by the government. in our country also we must have some Precautions in food safety. Agriculture - Food security is about not only remembering subsidies that are becoming more and making them of use so that the cultivator has to follow new techniques and has to do continuous updation in cultivation is necessary in any situation.

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner

# పరిశుభ్రతపై చియ్యేడులో అవగాహన



చియ్యేడులో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అనంతపురం రూరల్ : రూరల్ మండల పరిధిలోని చియ్యేడు గ్రామంలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 విద్యార్థులు అపరిశుభ్రతపై పరిశుభ్రత కార్యక్రమం చేశారు. రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 విద్యార్థులు ఆధ్వర్యంలో ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు గ్రామంలో చెత్తాచెదారం, మురికినీటిని తొలగించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం శానిటేషన్, ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జే రవీంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ వై పద్మనాభరెడ్డి, ప్రోగ్రాం అధికారి కేవీ భద్రప్ప, శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# Awareness on hygiene in Chiyedu

Anantapur Rural: RIPER NSS, Unit-1 students

During the one week special camp conducted a hygiene routine on uncleanliness. During this 7 days camp each day conducted different events. Corresponding to this fourth day program under the auspices of NSS Unit-1, Students of Raghavendra College of Pharmacy cleaned garbage and sewage from the village and sanitized with bleaching powder was extinguished. The event was attended by College Correspondent J. Ravindra Reddy, Principal Y. Padmanabha reddy, Program Officer KV Bhadrappa, Srinath. NSS students conducting a hygiene program in Chiyedu after people were made aware of the use of sanitation and plastic.

RIPER Principal ANANTAPUR

# ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

అనంతపురం రూరల్, న్యూస్‌లైన్ : యువతీ యువకులు మహమ్మారి ఎయిడ్స్‌పై తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలని రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చియ్యేడు గ్రామంలో సోమవారం రాఘవేంద్రఫార్మసీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఎయిడ్స్, రోగనిరోధకశక్తి, వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పురవీధుల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ మహమ్మారిని నిర్మూలించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌భద్రప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# Must be aware of AIDS

Anantapur Rural, News Line: Raghavendra Pharmacy College Correspondent Ravindra Reddy said that young men and women should have a proper understanding of the pandemic AIDS. The NSS organized an awareness program on AIDS, immunization and vaccination on the first day as part of a seven-day program organized by students of Raghavendra Pharmacy College in Chiyyedu village under the Mandal on Monday. Earlier, NSS students held a rally at the village. The slogan was to eradicate the AIDS epidemic. The event was attended by college Principal Padmanabhareddy, NSS Program Coordinator Bhadrappa and students

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner



అమృత, జీవన్‌కుమార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సత్యనారాయణ



సంధ్య శైలజకు బహుమతి అందజేస్తున్న కన్నన్

# సృజనకు అవార్డులతో సత్కారం

# **Honored with awards for creativity**


S. K. University, News today:

Pharmacy JNTU students at the National Pharmacy Week Festival attracted judges with their talent. On the occasion to this Raghavendra Pharmacy (Riper) College affiliated to JNTU conducted a week celebrations. In this event JNTU Industrial Relations, Placement Cell Director Satyanarayana and R .D.T Medical Director Kannan has been hand overed the prizes.

Prizes were awarded to students who showcased their skill, JNTU OTR student Sandhya Shailaja has won the first prize for her experiments on the methods of milk purification. Riper College students Mamatha and Jeevan Kumar won the Second prize in national level competitions. S Pawan Kumar Mehal and Jeevan Reddy of Riper College in quize bagged the first prize while Santosh Raju of Riper bagged the first prize in the elocution competition.

RIPER
Principal
ANANTAPUR

Scanned with CamScanner




శుక్రవారం 23 సెప్టెంబరు 2016

## ఉచిత వైద్య శిబిరం

కందుకూరు, అనంతపురం గ్రామీణం న్యూస్‌టుడే : గ్రామీణ మండలం కందుకూరు గ్రామంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసుటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (రైపర్) కాలేజీ విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యులు గ్రామస్థులకు డెంగీ, మలేరియా జ్వరాలు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోగులకు మందులను అందజేశారు.

# Free medical camp

Kandukur,Anantapuram Grameenam News Today: A free medical camp was organized in Grameen Mandal Kandukur village on Thursday. Under the guidance of Raghavendra Institute of Pharmaceutical Education and Research (RIPER) College students and staff, doctors briefed the villagers on dengue malaria fever, surroundings and personal hygiene. Patients were presented with medicines on this occasion.




Scanned with CamScanner

## రైపర్ కాలేజిలో రక్తదాన శిబిరం

ఎస్కేయూ రూరల్ అక్టోబర్ 1 (కెఎన్ఎన్) అనంతపురం రూరల్ మండలం క్రిష్ణమరెడ్డిపల్లి సమీపంలో గల రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల (రైపర్)లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆర్డీటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీనికి ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా హరినాథ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఆచార్య జె.రవీంద్రరెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని , దీనికి సహకరించిన ఆర్డీటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరంలో దాదాపు 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.



# Blood Donation Camp at Riper College

SKU Rural October 1, Anantapur Rural Zone: Raghavendra Pharmacy College, all students organized a blood donation camp in collaboration with R. D. T; Mr. Harinath acted as the program chief for this. College Correspondent J. Ravindra Reddy congratulated the students for attending the event. On this occasion, he said that the college students organize a blood donation camp every year. He thanked the R.D.T. staff for their cooperation. About 100 students donated blood in this camp

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner

# మాంద్యం సెగ తగలని ఫార్మా



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ డైరెక్టరు సత్యనారాయణ

ఎస్.కె.యూనివర్సిటీ, న్యూస్‌టుడే: మాంద్యం సెగ తగలని ఏకైక కోర్సు ఫార్మసీ మాత్రమేనని జేఎన్‌టీయూ ఇండస్ట్రియల్ రిలేషన్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టరు ఎస్.వీ.సత్యనారాయణ అన్నారు. రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలో వారం రోజులపాటు నిర్వహించిన ఫార్మసీ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమెరికాతో పాటు స్థానికంగా ఇతర నగరాల్లో అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. ఏదైనా కొత్త మందులను రూపకల్పనలో ప్రథమ ప్రాధాన్యం ఫార్మసీ విద్యార్థులదేనన్నారు. సరికొత్త మందుల రూపకల్పన దిశగా ఆలోచనలు సాగాలన్నారు. నాలెడ్జి, స్కిల్, యాటిట్యూడ్ ఉన్న విద్యార్థులు కచ్చితంగా రాణిస్తారన్నారు. తరగతి గదిలో 40 శాతం నేర్చుకుంటే ఇతర రంగాల ద్వారా 60 శాతం నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ మెడికల్ డైరెక్టర్ ఎం.కణ్ణన్, ప్రిన్సిపల్ పద్మనాభరెడ్డి, కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


# Depression will never hit the pharmacy course

JNTU Director Satyanarayana speaking

S, K. University, and News Today: JNTU Industrial Relations and Placement Cell Director says Pharmacy is the only course where depression can be avoided.

He was the chief guest at the closing ceremony at Raghavendra College of Pharmacy. Speaking to students on the occasion, he said the opportunities in America as well as in other cities locally are immense

They said students are the first priority in designing any new drugs. Mr. Satyanarayana said the ideas towards the newest drugstore. Students with knowledge, skill and attitude will definitely excel. He said that 10 per cent learning in the classroom would require 90 per cent learning through other fields. R.D.T Medical Director M. Kannan, Principal Padmanabha Reddy, Correspondent Ravindra Reddy and students participated in the program



# రక్తదానం అందరి బాధ్యత



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

అనంతపురం రూరల్: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ పద్మనాభరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం కృష్ణమరెడ్డిపల్లి సమీపంలో ఉన్న కళాశాలలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు పరిపాలనాధికారి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం వల్ల ప్రమాదంలో ఉన్న వారిని కాపాడవచ్చన్నారు. రక్తదానంతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. 18 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తం ఇవ్వొచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగశుభ, వీరేంద్ర, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# Blood donation is everyone's responsibility

Anantapur Rural: A blood donation camp was organized under the auspices of the Indian Red Cross Society on Tuesday at a college near Krishnamareddypalli in Ananthapuram Rural Zone. Raghavendra Institute of Pharmaceutical Education College Principal Padmanabhareddy said that everyone has a responsibility to donate blood to those in critical condition. Nearly 60 students donated blood. Ramakrishnareddy, the administrative officer along with the college principal, said that they had come to the rescue of those in danger due to blood donation. Blood donation is said to cause physical and mental well-being.

Everyone who is 18-60 years old and healthy can donate blood. NSS Program Officers Naga Shubha, Veerendra, Red Cross Society District Secretary Vishwanath, Medical Officer Dr. Ramireddy and others participated in the program.

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner




ఎస్కేయూ, డిసెంబర్ 13 (కె ఎన్ ఎస్) ఎస్కేయూ సమీపంలోని రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో కందుకూరులో రక్తదాన శిబిరం నిర్వహించారు. రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభరెడ్డి అధ్యక్షతన మంగళవారం ఈ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డా. రవీంద్రరెడ్డి, డా. కట్టా ఆనంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో యువత ముందు ఉండాలని.. ఆ దిశగా రాఘవేంద్ర ఫార్మసీ విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి వీరభద్రప్ప, అధ్యాపకులు ప్రకాశ్, నాగమణి, నారాయణ, జ్యోతి, బాలాజీ, డిక్సన్ ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు దీక్షిత్, రుద్ర, రాజవర్ధన్, ఐశ్వర్య, అనుషా, శశికళ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# Blood Donation Camp Under The Auspices of Raghavendra Pharmacy College

Blood donation camp SKU, December 13 (KNS): Blood donation camp organized at Kandukur under the auspices of Raghavendra College of Pharmacy near SKU. The camp was organized on Tuesday under the chairmanship of Raghavendra College of Pharmacy Principal Padmanabhareddy. The college correspondent for the event, Dr. Ravindra Reddy, Dr. Katta Anand was the chief guest. On this occasion they appreciated students for their participation in social service activities along with their studies. He suggested that the youth should be at the forefront in mobilizing the society and Raghavendra Pharmacy students should move forward in that direction.

NSS Officer Veerabhadrappa, faculty members Prakash, Nagmani, Narayana, Jyothi, Balaji, NSS volunteers Dixit, Rudra, Rajavardan, Aishwarya, Anusha, Shashikala, Manish etc. participated in the program.

RIPER Principal ANANTAPUR


Scanned with CamScanner

## రూ.1.25 లక్షల విరాళం

**జిల్లా సచివాలయం:** రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల యాజమాన్యం విరాళం ప్రటించింది. కళాశాల కరస్పాం డెంటు డాక్టర్ రవీంద్రా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పద్మనాభ రెడ్డి సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని ప్రజాదర్బార్ హాలులో కలెక్టర్ గంధం చంద్రుడును కలిసి రూ. 1.25 లక్షల చెక్కును అందజేశారు.

# Rs 1.25 lakh donation

District Secretariat: On Monday night the Management of Raghavendra College of Pharmacy, College Correspondent Dr. Ravindra Reddy and Principal Dr. Padmanabha Reddy have been handed over a check of 1.25 lakh rupees to Collector Gandham Chandradu at Prajadarbhar Hall of the Collectorate.




Scanned with CamScanner

## కందుకూరులో ఎన్ఎస్ఎస్ శిబిరం


అనంత రూరల్, న్యూస్‌టుడే: రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కందుకూరులో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక, ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెచ్చారు. ఎయిడ్స్, పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడానికి ర్యాలీలు నిర్వహించారు. పౌష్టికాహారం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో వీధులు శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ పద్మనాభరెడ్డి, పారిశ్రామిక వేత్త కట్టా ఆనంద్, కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి వీరభద్రప్ప, అధ్యాపకులు శ్రీనాథ్, నారాయణ పాల్గొన్నారు.

# NSS Camp at Kandukur

Anantha Rural, Newsday: Raghavendra Pharmacy NSS volunteers conducted various activities for a week in Kandukur. Organized community health service programs brought awareness among the people. Rallies were held to raise awareness on AIDS and environmental protection. The streets in the village were cleaned. Principal Padmanabha Reddy, Industrialist Katta Anand, Correspondent Ravindra Reddy, NSS Officer Veerabhadrappa, Faculty members Srinath and Narayana participated

RIPER
Principal
ANANTAPUR

Scanned with CamScanner



## విద్యార్థులు సామాజిక సేవా నిర్మాతలు

ఎస్కేయూ, న్యూస్‌లైన్: విద్యార్థులు తలచుకుంటే సామాజిక సేవా నిర్మాతలవుతారని రాఘవేంద్ర ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్, చైర్మన్ పద్మనాభరెడ్డి అన్నారు. ఎస్కేయూ సమీపంలో ఉన్న రాఘవేంద్ర బి-ఫార్మసీ కాలేజీలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఎయిడ్స్‌పై అవగాహన, వ్యవసాయ ఆధునిక పద్ధతులు, నీటి వినియోగం, పౌష్టికాహారం, హెల్త్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ధూమపానంపై వ్యతిరేక ర్యాలీతో పాటు ఆర్డీటీ సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 460మందికి వైద్యపరీక్షలు చేశారు.

# Students are Social Helping Consequence Producers

SKU news line: Raghavendra college of Pharmacy conducted a one week NSS special campain programme celebrations. on this occasion Dr Y Padmanabha reddy has guided students that if students think positively they can change the social concequences. in this special camp volenteers conducted awareness on AIDES and new techniques for updation of agriculture, usage of water and nutrient food by a health exibiton, rally on awareness to stop smoking, and with the support of RDT they conducted medical camp. 460 people were participated in this medical camp

RIPER
Principal
ANANTAPUR

Scanned with CamScanner

# పొగాకు నివారణపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఫార్మసీ విద్యార్థులు

**జేఎన్‌టీయూ, న్యూస్ టుడే:** రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల విద్యార్థులు సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ నుంచి టవర్‌క్లాక్ వరకు సాగింది. పొగాకు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పొగాకు పీల్చడం వల్ల ఆయుష్షు క్షీణిస్తుందని నినాదాలు చేశారు. ప్లకార్డులు చేత పట్టుకొని నగర ర్యాలీ నిర్వహించడం ఆకర్షించింది. ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి, ప్రిన్సిపల్ పద్మనాభరెడ్డి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్టా ఆనంద్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వీరభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# Student Rally on Tobacco Prevention

JNTU, News Today: On Monday RIPER college students has successfully conducted rally on tobaco. Rally has been started from sapthagiri cercle to till tower clock and ended successfully with a slogan called life expectancy is declining. The RIPER College NSS students on the occasion of Pharmacy Week conductedtobacco rally which was with a beautifully and very meaningful placards.

Correspondent Raveendra Reddy, Principal Padmanabha Reddy, District Chemist and Druggist Association & District Principal Katta Anand, NSS Coordinator Veera Bhadra and students participated in the program and they gave the aware ness that Everyone wants to work for tobacco prevention and by mentioning that some serious issues the students gave some awareness to the public by some slogans which are caused Due to inhalation of tobacco people are dying with various illness.




Scanned with CamScanner

## సామాజిక సేవ బాధ్యతగా గుర్తించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఫార్మసీ కళాశాల విద్యార్థులు

ఎస్కేయూ, న్యూస్‌లైన్: సామాజికసేవ తన బాధ్యతగా ప్రతి విద్యార్థి గుర్తించాలని రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల చైర్మన్ పద్మనాభరెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం మండలం కందుకూరు గ్రామంలో ఆ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బద్రన్న మాట్లాడుతూ.. విద్యార్థులంతా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. క్యాంప్ మొదటి రోజులో భాగంగా గ్రామస్థులకు హెచ్ఐవీపై అవగాహన కల్పించి, ఉచిత రక్తగ్రూపు పరీక్షలు చేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు రాజవర్ధన్, సాహితీ, రవి, కృష్ణవేణి, మనీష్ పాల్గొన్నారు.

# Social service should be recognized as a responsibility

SKU, News Line:

RIPER College of Pharmacy students organized the rally

Raghavendra College of Pharmacy Chairman Padmanabha Reddy said that social service should be recognized by every student as his responsibility. He was the chief guest at the event. NSS officer Badrappa said that all the students were happy to undertake such social service programs. As part of the first day of the camp, the villagers were made aware of HIV and free blood group tests were conducted. They also explained the need for cleanliness of the surroundings. Students Rajawardhan, Sahitya, Ravi, Krishnaveni, Manish participated.

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner

# చియ్యేడులో వైద్యశిబిరం

చియ్యేడు (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రాఘవేంద్ర ఔషధ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చియ్యేడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వారం రోజులుగా గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. చివరిరోజు శనివారం వైద్యశిబిరానికి స్పందన లభించింది. జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త నారాయణరెడ్డి, కరస్పాండెంట్ జె.రవీంద్రనాథరెడ్డి, ప్రిన్సిపల్ వై.పద్మనాభరెడ్డి పాల్గొని మాట్లాడారు. వైద్యులు విక్రమసింహా, నాగభూషణం, షాజీదా సలామ్‌లు రోగులకు చికిత్సలు చేశారు. రక్త నిర్ధారణ, హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు.

# Medical Camp in Chiyyedu

Chiyyedu (Ananthapuram), News Today: NSS students of Raghavendra Pharmaceutical College conducted a free medical camp in Chiyyedu village. The medical camp conducted medical examinations for arround thousand people and distributed medicines. The NSS camp was conducted in the village for a week.

The response to the weekly medical camp was overwhelming. JNTU NSS Co-Organizer Narayana Reddy, Correspondent J. Ravinder Reddy and Principal Y. Padmanabha Reddy spoke. Doctors Vikrama sinha and Nagbhushanam, Shahida salam treated the patients. Blood diagnosis, Hb tests were performed.

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner

# Students spread the word in villages

SPECIAL CORRESPONDENT
ANANTAPUR


Volunteers of the National Service Scheme(NSS) from Jawaharlal Nehru Technological University(JNTU) and Raghavendra Institute of Pharmaceutical Education and Research(RIPER) (Autonomous) participated in a week-long special camp on Coronavirus-2019 in the villages surrounding the university to raise awareness on the disease among the residents.

The camp concluded on Sunday during which the students of RIPER cleaned some of the streets in Cheyyedu village. They asked people to visit the nearest health professional as and when someone gets the symptoms of fever (above 101 degrees), running nose and dry cough. People were asked to avoid crowded places, and those having the symptoms must quarantine themselves, the students said.

JNTUA University Vice-Chancellor S. Sreenivasa Kumar participated in an awareness programme at the School of Management Studies where the volunteers listened to Director M.L.S. Devakumar and other health professionals on the precautions to be taken.

RIPER
Principal
ANANTAPUR

Scanned with CamScanner




కూడేరు వీధుల్లో ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగులు పెద్దన్న [illegible], రాజా, లక్ష్మన్న, రాజులింగం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఎస్కేయూనివర్శిటీ, మార్చి 28 ( ఆన్‌లైన్): ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ డైరెక్టర్ ఎవి రమణాచారి మాట్లాడుతూ మానవత విలువలను గుర్తించి సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు రక్తదానం చేయడం వలన ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడి జీవితాన్నిచ్చిన వాళ్ళు అవుతారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభరెడ్డి, కరస్పాండెంట్ రాఘవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# Blood Donation Camp Organized By NSS RIPER

SK University, March 28 (Online): A blood donation camp was organized at Raghavendra Pharmacy College on Monday under the auspices of NSS. Deputy Director A.V. Ramanachari, who was present as the chief guest at the event, said that by recognizing the values of humanity and donating blood when a fellow human being is in danger, they will be the ones who save lives. College Principal Dr Padmanabhareddy, Correspondent Dr Raveendra Reddy and others participated in the program.




Scanned with CamScanner

# కష్టపడితే తల్లిదండ్రుల కలలు సాకారం

క్రిష్ణమరెడ్డిపల్లి, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల కలలను పిల్లలు సాకారం చేసినప్పుడే [illegible] ఉంటుందని ఆర్డీఓ ఇస్మాయిల్ పేర్కొన్నారు. శుక్రవారం రాఘవేంద్ర [illegible] కళాశాలలో విద్యార్థులకు [illegible] సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి. ఇష్టంతో చదివితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల ఆశలకు



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ ఇస్మాయిల్

వమ్ము చేయకుండా నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఎంత ఎత్తుకు ఎదిగినా పరోపకారం మరువకూడదు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ వై.పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ కళాశాల తరఫున అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్డీఓ ఇస్మాయిల్ సూచనలను అందరూ పాటిస్తే జీవితంలో ఎంతో ఎత్తుకు చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ జె.రవీంద్రా రెడ్డి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ రచించిన ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

# Parents' dreams come true if they work hard

Krishnamareddypalli, News: Today, RTO Ismail says that parents' dreams come true only when children make their studies effective. On Friday, he had given a talk at the Raghavendra Pharmacy College about his the opinion that the responsibility is on everyone to fulfil the goal without offending the students and it is not as easy as that. If you read once it won't be sufficient, you has to apply them to real life practices to achieve command over what you have studied is important.

Raghavendra institute of pharmaceutical education and research Principal, Y Padmanabha Reddy said that RDT is carrying out various social programs on behalf of the college and hoped that if everyone adhered to the principles of perseverance; they would reach great heights in life. Other faculty members and J. Ravindra Reddy participated in this function

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner

# కరోనా వైరస్‌పై అవగాహన సదస్సు

అనంతపురం,మార్చి,12,(మనంన్యూస్)ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజుల నుండి చియ్యేదు గ్రామంలో కరోనా వైరస బేటీ బచావో బేటీ పడవో.మహిళ భద్రత నీటి సంరక్షణ.స్వచ్ భరత్ మరియు పలు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా రైపర్ ఔషద కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ రైపర్-యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పద్మనాభ రెడ్డి.కరెస్పాండంట్ జె.రవీంద్రరెడ్డి.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగశుభ.తదితరులు పాల్గొన్నారు.

# Corona virus awareness seminar

Anantapur, March, 12: Students organize an awareness summit in Chiyyedu village for the last three days as part of the NSS special camp program. Awareness seminars on women's safety, water conservation, Swachh Bharat and many more were organized. Riper College Principal Dr. Y. Padmanabha Reddy, Correspondent J. Ravindra Reddy, NSS Program Officer Naga Shubha and others participated in the program.

RIPER
Principal
ANANTAPUR

Scanned with CamScanner

## రైపర్ కళాశాల యాజమాన్యం దాతృత్వం

### సీఎం రిలీఫ్ ఫండ్‌కు మరో రూ.2 లక్షల విరాళం





విశాల ఫెర్రర్‌కు సన్‌ఫ్లవర్ ఆయిల్ క్యాన్‌లు అందజేస్తున్న మన్మితరెడ్డి. నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నాగశోభ

**అనంతపురం అర్బన్, మే 2:** కరోనా విపత్తులో రాఘవేంద్ర ఫార్మాస్యూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ కళాశాల (రైపర్) యాజమాన్యం దాతృత్వాన్ని చాటుకుంది. సీఎం సహాయ నిధికి శనివారం రూ.2 లక్షల విరాళాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ఇదివరకే రూ.1.25 లక్షల విలువైన చెక్కును గత నెలలో కలెక్టర్‌కు అందజేశామన్నారు. తమ వంతుగా మొత్తం రూ.3.25 లక్షలు సాయమందించడం ఆనందంగా వుందన్నారు.

**బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి నెల జీతం విరాళం**

రాఘవేంద్ర ఫార్మాస్యూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ కళాశాల (రైపర్) ప్రిన్సిపాల్ డాక్టర్ వై పద్మనాభరెడ్డి కుమార్తె మన్మితరెడ్డి కరోనా విపత్తులో ముందుకువచ్చింది. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్న ఆమె తన నెల వేతనాన్ని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి విరాళంగా అందజేశారు. 15 కిలోల సామర్థ్యం ఉన్న 20 క్యాన్‌ల సన్‌ఫ్లవర్ ఆయిల్ రూపంలో ఆర్డీటీ ప్రతినిధి విశాల ఫెర్రర్‌కు అందజేసినట్లు ఆమె తెలిపారు.

**నిత్యావసరాల పంపిణీ**

రైపర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శనివారం కోఆర్డినేటర్ నాగశోభ నగరంలోని పలుకాలనీల్లో పేదల ఇంటింటికి తిరుగుతూ కిట్‌లను అందజేశారు.

# Another Rs 2 lakh donation by the RIPER College Ownership Charity CM Relief Fund

Anantapur Urban, May 2: The Raghavendra Pharmaceutical College of Education and Research (RIPER) has expressed its generosity in the corona disaster. The management on Saturday donated Rs 2 lakh to the relief fund. On the occasion, Principal Dr Y.Padmanabhareddy had already handed over a check worth Rs 1.25 lakh to the Collector last month. He said he was happy to contribute a total of Rs 3.25 lakh.

# Donation of one month's salary to Battala Palli Hospital

Raghavendra institute of pharmaceutical education and research principal Dr y Padmanabha reddy, daughter Manvitha reddy who is working as software engineer in Bangalore and she has donated her one month salary during this pandemic corona crises.

# Distribution of necessities

Raghavendra institute of pharmaceutical education and research, NSS coordinator B Nagashubha distributed household necessities to the poor people residing at different colonies during pandemic corona crises

RIPER Principal ANANTAPUR

Scanned with CamScanner